Reg. No. M. 3152.

26-1-51 శుక్రవారం

ESTD. 1930

# జమీన్‌రైతు

THE 'ZAMIN RYOT' ANDHRA KISAN WEEKLY

3 అణాలు

మేనేజింగు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటి 23 | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 4

## రష్యాను అనుసరిస్తే ప్రపంచానికి ముక్తిలేదు!



మొన్న ఈమధ్య మద్రాసులో అంతర్జాతీయ సంబంధముల సంస్థ ప్రారంభోత్సవానికి అధ్యక్షతవహిస్తూ 'స్వతంత్ర' సంపాదకులు శ్రీ ఖాసా సుబ్బారావుగారు రష్యాను గూర్చి కొన్ని అభిప్రాయాలను వెలిబుచ్చారు. వాటిని మా పాఠకులు గమనించడం ముఖ్యమనితలచి ఈదిగువ ఇస్తున్నాము.

"...అసమానత్వం రూపుమాపాలని, మానవాళికి తాను మహిమాన్విత మేటినని రష్యా భావం. ప్రపంచంలోని యితరదేశాల కమ్యూనిస్టుపార్టీలు, రష్యానుండి ఆదేశాలను పొందుతాయి. ఇటీవలనే, యిండియాలో రష్యావారు దేశభాగములలో ఒక

*కొరత 4-వ కాలంలో చూడుడు

# నెల్లూరు పి. సి. సి. ఎన్నికలు

గెలిచినవారిలో ముఖ్యులు: శ్రీ గోపాలరెడ్డి ఎ. సి. సుబ్బారెడ్డి, వంగల్లు కోదండరామరెడ్డి, బొమ్మా శేషురెడ్డి ప్రభృతులు.

ఓడినవారిలో ముఖ్యులు: బత్తెన రామకృష్ణారెడ్డి, యస్. వెంచురామానాయుడు, కె. యల్. నారాయణరావు ప్రభృతులు.

| | | |
|---|---|---|
| దర్శి:- (1) | పోట్లపల్లి గురప్పనాయుడు | 63 |
| | సునుం ముసలారెడ్డి | 59 |
| | చెడిపోయినవి | 7 |
| పొదిలి:-(2) | మాకినేని పర్నయ్య | 65 |
| | కైపు పీరారెడ్డి | 14 |
| | చెడినవి | 4 |
| కందుకూరు: | | |
| ఉత్తరం (3) | గుజ్జం చెంచయ్య | 53 |
| | యస్. వి. ప్రసాద్ | 19 |
| | పట్టాభిరామచారి | 2 |
| దక్షిణం (4) | జివి కొండయ్య | 53 |
| | యస్. వెంచురామానాయుడు | 49 |
| | చెడినవి | 3 |
| కావలి-- (5) | వేమిరెడ్డి అయ్యపరెడ్డి | 32 |
| | కాను చినశేషయ్య | 15 |
| ఉదయగిరి--(6) | కాశిం వెంకటురెడ్డి | 54 |
| | యేనుగంటి కోటయ్య | 50 |
| | చెడినవి | 15 |
| కోవూరు | | |
| పడమర-(7) | బెజవాడ గోపాలరెడ్డి | 51 |
| | గాదిరాజు కాళయ్య | 9 |
| | చెడినవి | 9 |
| తూర్పు- (8) | కలవాల శంకరరెడ్డి | 19 |
| | బత్తిన రామకృష్ణారెడ్డి | 15 |
| నెల్లూరు:- | | |
| తూర్పు- (9) | వంగల్లు కోదండరామరెడ్డి | పోటీలేదు |
| పడమర- (10) | బొమ్మా శేషురెడ్డి | ,, |
| గూడూరు:-(11) | వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డి | 50 |
| | గుర్దేటి వీరభద్రయ్య | 30 |
| | చెడినవి | 5 |
| ఆత్మకూరు- (12) | బల్లేపాటి రామిరెడ్డి | పోటీలేదు |
| కనిగిరి:-(13) | ఎ. సి. సుబ్బారెడ్డి | ,, |
| సూళ్లూరుపేట:-(14) | జేవాటి వెంకటరెడ్డి | ,, |
| వెంకటగిరి:-(15) | పాదలేటి వెంకట | |
| | స్వామిరెడ్డి | 100 |
| | కె. యల్. నారాయణరావు | 23 |
| | చెడినవి | 3 |
| రాపూరు:-(16) | వేలూరు యీశ్వరయ్య | 38 |
| | గంగిశెట్టి వెంకటరత్నం | 37 |

* * *

నెల్లూరుజిల్లా 16 స్థానాలలో 5 స్థానాలకు పోటీలేకుండా గెల్చారు. తక్కిన 11 స్థానాలకు మాత్రం పోటీవుండి ఎన్నికలు జరిగినవి.

గోపాలురెడ్డిగారికి పోటీలేకుంటే నామోషీగావుంటుందని కాళయ్యను నిలబెట్టేగాని, చివరకు కాళయ్యగూడా తన ఓటు గోపాలురెడ్డిగారికే యిచ్చారన్నాడు. చెడిపోయిన 9 ఓట్లుగూడా గోపాలురెడ్డిగారివే. కావున కాంగ్రెసు గోపాలయ్యకు, కమ్యూనిస్టు అభిమాని కాళయ్యకు లేడా 60 ఓట్లన్నమాట.

* * *

బత్తెన రామకృష్ణారెడ్డి ఓడడంతో ఆయన కాంగ్రెసు రాజకీయ జీవితం పరిసమాప్తమైనట్లే. ఇక ప్రకాశంపంతుల ప్రొంటులోనే ఆయన చిందులు.

అసలు మహానంద అవ్యక్తం, ఎ. సి. రెడ్డి సామ్యవృష్టి, రామానాయుడి అసమర్థతలో బత్తిన రెడ్డి వర్కింగు కమిటీ సభ్యుడై 4 దినాలు భాగోతంఆడినాడేగాని లేకుంటే ఆయన యేనాటి రాజకీయజీవితాని వెలిబెట్టి చూపించమంటారు?

అయితే వీరితో గెల్చిన శంకరయ్యనుగూర్చి గూడా చెప్పతగింది యింతవుంటే ఏమీ కనిపించదంలేదు. అయినా చూదాము.

* * *

జిల్లా బోర్డు ప్రెసిడెంటు వెంచురామానాయుడుగారు ఓడడమంటే, చివివాళ్ల పంచకు అదే కారణం అవదా! రంగాగారిపక్షం గెలిచేట్టుంటే కొండయ్యకు వర్కింగ్ కమిటీ సభ్యత్వం తప్పదు. అయితే కొండయ్యకు జ్ఞానస్నానం అవసరం.

* * *

ఇక వెంకటగిరి స్థానంలో నారాయణరావుగారు మానుకుంటేనే బాగుండేది. 77 ఓట్ల మెజారిటీ వున్నప్పుడు పోటీకెందుకొచ్చినట్లు?

* * *

ఈ యెన్నికల కోలాహలానికంతా నర్సే కానసభా సభ్యుల నిర్ణయానికారము రాష్ట్ర కాంగ్రెసు చేతులలో వుంటుందనే యిరుపక్షాల హడావిడంతా—ఆ బుద్ధి కారంతీసివేస్తే యిక శివం లేని పొంకపోతుంది పదవీకాంక్షితులకు.

* * *

ఇక మా చిరకాలవాంఛితమైన రంగా గారి మంత్రివర్గపక్షాల కలయికే సూక్ష్మమైపోతున్నది. ఏకీ వాక్యతమార్గాలనాము?



6-1-51 తేది మద్రాసు గవర్నర్ భావనగర్ మహారాజా, వెలుపూరులో పాఠశాల, వైద్యశాలలకు శంకుస్థాపన జరిపిన సందర్భంలో, దాత శ్రీ వేలూరి సంజీవప్పనాయుడుగారు సన్మాన పత్రాన్ని వెండి కేస్కెట్‌లో పెట్టి గవర్నరుకు సమర్పిస్తున్నారు.

పోటీలేని 5 స్థానాలు మంత్రివర్గం పక్షానివే. పోటీవున్న 11 స్థానాలలో 7 స్థానాలకు మంత్రివర్గపక్షంవారే గెలిచారు.

అంటే మొత్తం 16 స్థానాలలో 12 స్థానాలు మంత్రివర్గపక్షానివి, 4 స్థానాలు రంగాపక్షానివి. ఈ 4 లోగూడా రెండు గుడ్డుగారిపోతే ఆశ్చర్యపడనక్కరలేదు. ఒకవేళ 5 స్థానాలు రంగాగారి పక్షానికి వచ్చినా రావచ్చు. అవకాశవాదులు, స్వార్థకాంక్షితులు వున్నప్పుడు యిది తప్పదుగదా!

* * *

## నిజంగా మహర్షే!

మొన్న మద్రాసునగరంలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సభ్యత్వానికి పోటీచేసిన బాలసుబ్రహ్మణ్యమూర్తిగారికి ఒక్క ఓటుకూడా రాలేదట. అంటే, ఆయనకు మహర్షి బిరుదాన్ని ప్రజలు యిచ్చారు సార్థకంచేశారన్నమాట!

## ఖాసా సుబ్బారావుగారి అభిప్రాయం

వారపత్రికను ప్రారంభించారు. ఇది కేవలం రష్యా ప్రభుత్వ పెట్టుబడితో నడుస్తున్నదే. ఏది నిజంగా యదార్థమైనదో, ఏది కాదో నిర్ధారించుకొనే పరిజ్ఞానం మన దేశప్రజలకు లేకపోవడంవల్ల, వేలకు వేల ప్రజలు రష్యా ప్రచారానికి మోసపోతున్నారు." అనిరి.

దరిద్రం తుడిచిపెట్టబడనిదే కమ్యూనిజం పోదనిచెప్తూ "అయితే ప్రపంచం రష్యాను అనుసరిస్తే ముక్తిలేదు. రష్యాను ప్రతిఘటించాలి" అని సుబ్బారావుగారనిరి.

# అందమయిన 5-వ వారము

## ఆంధ్రదేశములో అన్ని ముఖ్య కేంద్రములలో

* సంసారం *




* సంసారం *

# నెల్లూరు మణిటాకీసులో 2-వ వారము

**1950-వ సంవత్సరపు మహత్తర సాంఘికచిత్రము.**

ప్రేక్షకలోకాన్ని ఆనందంలో ముంచివేస్తున్నది — చూచి ఆనందించండి.

ప్రొడ్యూసర్ :
కె. వి. కృష్ణ & సి. వి. రంగనాధదాస్

స్టూ డి యో :
వాహిని & శోభనాచల

మాటలు — పాటలు :
సదాశివబ్రహ్మం — గోపాలరాయశర్మ

డిస్ట్రిబ్యూటర్సు:- ఆంధ్రా : గోకులకృష్ణా - విజయవాడ — సీడెడ్ : మహాత్మా పిక్చర్సు.

నైజాం అండ్ మైసూరు : రాజశ్రీపిక్చర్సు - విజయవాడ.

*Editor, Printer & Publisher N. Sree Ramamurthy, Zamin Ryot Power Press, 170 Thipparajuvari St. Nellore.*